# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 31 జనవరి, 2025 | పేజీలు : 08


## ఎన్నికల నియమాల్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

పాపన్నపేట ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

(వార్త మెయిన్ పేజీలో)



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావాలిని పాటించాలని జిల్లా కలెక్టర్ రావుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పాపన్నపేట ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ శాసనమండలి, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ బూతులను ఆయన పరిశీలించారు. రెండు గదులను పాపన్నపేటలో ఎంపిక చేశామన్నారు. ఒకటి పట్ట బద్రుల ఎమ్మెల్సీ మరొకటి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

### ఇంటిగోడను కూల్చివేశారని

# మున్సిపల్ కార్యాలయం ముందు ముగ్గురు ఆత్మహత్యా యత్నం

* మున్సిపల్ కార్యాలయం ఎదుట ముగ్గురు డిజిల్ పోసుకొని ఆత్మహత్య యత్నం- అడ్డుకున్న పోలీసులు
* రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేస్తే నోటీసు అవసరం లేదు- మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్



(వార్త మెయిన్ పేజీలో)



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసు ఇవ్వకుండ గోడను కూల్చివేశారని ఆరోపిస్తూ జిల్లా కేంద్రంలోని 12 వార్డు రాఘవేంద్రనగర్‌కు చెందిన ముగ్గురు బాధితులు పసునురి చంద్రం. నిర్మల, శశిదర్‌లు డిజిల్ పోసుకొని ఆత్మహత్యానికి పాల్పడిన సంఘటన గురువారం జరిగింది. మున్సిపల్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వచ్చి బాధితులకు నీళ్ల చల్లారు. ఈసంఘటన వివరాలు ఇలావున్నాయి. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రాఘవేంద్రనగర్‌కు చెందిన పసునురి చంద్రం, నిర్మలకు చెందిన ఇంటి ప్రహరి గోడను మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఏలాంటి సమాచారం ఇవ్వకుండ ఇంటి ప్రహరి గోడను కూల్చివేశారు.

# మట్టిదిబ్బెలు కూలి ఉపాధి కూలీలు దుర్మరణం

* గోవర్ధనగిరిలో విషాదం
* బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం-మంత్రులు పొన్నం, సీతక్క.కొండ సురేఖ



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి/ అక్కన్నపేట :** సిద్దిపేట జిల్లా అక్కెనపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మట్టిదిబ్బ కూలగా తల్లి కూతుళ్లు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఐదుగురు తీవ్రగా యాలకు గురైనారు. ఈప్రమాద ఘటనలో కందారపు సరోజన (52) కూతురు అన్నాజి మమత (25) మృతిచెందారు. గురు వారం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లారు.

వివరాలు మెయిన్‌లో...

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం: హామీలు అమలు చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/ హత్నూర:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటితో 420 రోజులు పూర్తి అవుతుంది. ఎన్నికలప్పుడు 420 కల్లబిల్లి హామీలనుఇచ్చి అందులో తూతూ మంత్రంగా ఒక రెండు హామీలు అమలుచేసి ఎప్పటికప్పుడు మాటలు మారుస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సాకాలంలో రైతు ఋణమాపీ , చేయకుండా రెండు పంటలు రైతు భరోసా, ఇవ్వకుండా పెంచుతామన్న పెన్షన్లను ఇవ్వ కుండా ఎప్పటికప్పుడు మాటలు మోసం చేస్తూ పబ్బం గడు పుతున్నా కాంగ్రెస్ పార్టీ నిరంకుశ మోసాల వైఖరికి నిరస నగా గురువారం నాడు గాంధీ వర్ధంతి సందర్భంగా వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హత్నూర మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ దౌల్తా బాద్ గ్రామంలో గాందీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో దౌల్తా బాద్ ,బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అజ్మత్‌అల్లి బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పటేల్, కిషన్ గౌడ్, పిలముల యాదయ్య, పిలముల నవీన్, అరికటిక నందు సదానందం ప్రశాంత్ హైమత్ తది తరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి జాతిపిత గాంధీకి ఘననివాళి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి జాతిపితకు ఘననివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తి అయిందని మహాత్మగాందీకి విన్నవించారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని రంగాల్లో ముందుడుగు కనబడుతుందన్నారు. కాంగ్రెస్ 6 హామీలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ,ఆహార భద్రత (రేషన్) , మొదలగు పథకాలను ప్రవేశ పెట్టి ముందడగు వేసిందన్నారు. రైతు భరోసా క్రింద మొదటి విడతగా రూ. 563కోట్లు మంజూరు చేసి రైతుల ఖాతాలో వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయసంస్థ తోపాజీ అనంతకిషన్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి యుద్ధభేరి సభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గణపురం:** ఫిబ్రవరి 2వ తారీఖు ఆదివారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని భూపాలపల్లి బిసి పొలిటికల్ జాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. గురువారం గణపురం మండల కేంద్రంలో బీసీ యుద్ధభేరి సభ పోస్టర్ ను బీసీ సంఘాల నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ వర్గాలకు చెందిన వారే కాకుండా ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు యుద్ధభేరి సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పెండ్యాల సంపత్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన విద్యార్థి

**ప్రజాపక్షం/మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగర్ ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఇస్లావత్ చరణ్ అదృశ్యమయ్యాడు.



కేసముద్రం మండలం కోమటిపల్లి తండాకు చెందిన చరణ్ సంక్రాంతి సెలవుల్లో ఇంటికి వెళ్ళగా ఈ నెల 23న తండ్రి నరసింహా హాస్టల్‌కు తీసుకువచ్చి హాస్టల్ గేటు ముందు వదిలి, తన కూతురును గూడూరు హాస్టల్‌లో దించేందుకు వెళ్ళాడు. గురువారం ఆశ్రమ పాఠశాల వార్డెన్ నరసింహకు ఫోన్ చేసి మీ అబ్బాయి చరణ్ ఇప్పటి వరకూ హాస్టల్‌కు రాలేదు, ఎప్పుడు పంపిస్తారని అడగడంతో తన కొడుకును ఈనెల 23నే హాస్టల్ వద్ద వదిలి వెళ్ళానని చెప్పడంతో చరణ్ కోసం వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో గూడూరు పోలీస్‌స్టేషన్‌లో బాలుడి అదృశ్యంపై పిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినవారు 9666574633,8712656963 నెంబర్లకు సమాచా రం ఇవ్వాలని బాలుడి ఆచూకి తెలిపినవారికి పారితోషికం ఇస్తామని తెలిపారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం పదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ శివకుమార్, తేతజీ పాఠశాల కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్‌రావు, రిటైర్డ్ టీచర్ బండ కాళిదాసు హాజయ్యారు. పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి వారి అనుభవాలను తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శివకుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల సందేశం ద్వారా పాఠశాల గొప్పతనం విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే విషయంలో 42 ఏళ్లుగా రాజీలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ పాఠశాల స్థాపించిన ఊర్మిళా దేవి చిరస్మరణీయులని వారి అడుగు జాడల్లో వారి కుమారుడైన ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారం కర్ణ ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, సుచిత్ర, సంధ్య, జి. సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## అహింస అనే ఆయుధంతో దేశ స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత గాంధీ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతం త్ర్యం సముపార్జించిన జాతిపిత మహాత్మాగాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు. అహింస అనే ఆయుధంతో సూర్యుడు అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి దాస్యశృంఖలాల నుంచి భరతమాతకు విముక్తి కలిగించిన గొప్ప మహోన్నతుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుప్పాల రాజేందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, మాజీ కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుల అరెస్ట్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** భూపాలపల్లిమున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లె గ్రామానికి చెందిన కందుల సురేష్ (37) అనే వ్యక్తి హత్య కేసు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు. బాలాజీ నగర్ కాసింపల్లి గ్రామానికి చెందిన కందుల సురేష్ 27 న అనుమానస్పదంగా మృతి చెందగా అతని తల్లి కందుల సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. బుధవారం మృతిని భార్య కందుల స్వప్న పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయి తన భర్త కందుల సురేష్ ను అక్రమ సంబంధం కు అడ్డు వస్తు న్నాడని ఈనెల26 న రాత్రి అతడు తినే ఆహారంలో విష పదార్థం ఇచ్చి ఆ తర్వాత ముఖంపై బొంతతో అదిమి చంపినట్లుగా ఒప్పుకోగా ఆమెను జ్యూడిషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు. అనంతరం దర్యాప్తులో భాగంగా కందుల స్వప్న తో అక్రమ సంబందం కలిగివున్న జవహార్ నగర్ కు చెందిన కుంట్ల స్వామి (40) ఒక పథకం ప్రకారం మృతుడు కందుల సురేశ్ తినే అన్నంలో విషం కలుపుటకు స్వప్న కు సహకరించాడని, వీరిద్దరు కలిసి ఒక పథకం ప్రకారం మృతుడు కందుల సురేశ్ ను చంపారని, తేలడం తో గురువారం భూపాలపల్లి ఆర్టిసి బస్టాండ్ వద్ద నిందితుదు కుంట్ల స్వామిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకోగా రిమాండ్ కు తరలించినట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

## వినోదంలో దోపిడీ...!!

### కొత్త సినిమా వచ్చిందంటే యజమానులకు పండుగే

### ప్రేక్షకుల జేబులు ఖాళీ చేస్తున్న స్టాల్స్

### విచ్చల విడిగా డబుల్ రేట్లు వసూలు




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** కొత్త సినిమా వచ్చిందంటే చాలు స్టాల్స్ యజమానులకు పండగే!. కొత్త సినిమా వచ్చిందని వినోదం కోసం పిల్లలతో సినిమాకి వెళితే పిల్లలు అడిగిందలా తల్లిదండ్రులు కొని ఇవ్వాల్సిందే! ఇదే అదునుగా చేసుకుని సినిమా హాల్స్ లోని స్టాల్స్‌లో విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారు. కొత్త సినిమా వచ్చిన రోజు స్టాల్స్‌లోనూ కొత్త రేట్లతో బోర్డులపై స్లిప్‌లు అతికించి పెట్టడం విడ్డూరంగా ఉంది. అడిగే నాథులు లేడనా? హెచ్చరించే అధికారులు లేరనా? సంబంధిత అధికారుల దృష్టి, తనిఖీలు లేవనా? ఏది ఏమైనా వినోదం కోసం సినిమాకు అయ్యే ఖర్చుకంటే థియేటర్‌లోని స్టాల్స్‌లో తినుబండారాలకు అయ్యే ఖర్చుమాత్రం ప్రేక్షకుల సినిమా మోజులో ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారు. బయట రూ.15రూపాయలకు వచ్చే ఎగ్ పఫ్ రూ.40కి అమ్ముతున్నారు. 45గ్రా పాప్‌కార్న్ రూ.60, ఫ్రెంచ్‌ఫ్రైస్ రూ.70, రూ.15 ఉండే ఆలు సమోస రూ.30 చొప్పున విచ్చలవిడిగా అమ్ముతున్నారు. అధికారుల తనిఖీలు, హెచ్చరికలు లేకపోవడంతో యాజమాన్యం కూడా పట్టించుకోవడంలేదు, పార్కింగ్ నుంచి మొదలు పెట్టి స్టాల్స్ వరకూ అధిక వసూళ్ళు చేస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవిన్యూ అధికారులు కొత్త సినిమాలు వచ్చినప్పుడు యాజమాన్యాలు చేసే జిమ్మిక్కులు, కొత్త స్లిప్‌లపై దృష్టి పెట్టి వారిపై కఠన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రక్షేకులు కోరుతున్నారు.

## మండలంలో ఎన్నికల కోడ్

### రాజకీయ పార్టీల దిమ్మలకు, విగ్రహాలకు ముసుగులు

### పార్టీల ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగింపు



**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులో భాగంగా గురువారం ఉదయం రాజకీయ పార్టీల దిమ్మెలకు రాజకీయ నేతల విగ్రహాలకు అలాగే రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, జెండాలు తొలగించి ఎన్నికల కోడ్ నిబంధనలను అమలు చేశారు. ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశంపై వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యదర్శి గగ్గూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది వేపచెట్టు సెంటర్ లోని ఎన్‌టిఆర్ విగ్రహంతో పాటు గెస్ట్‌హౌస్ ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి ముసుగులు కట్టారు. అలాగే బస్టాండ్ ఎదురుగా ఉన్న సిపిఎం పార్టీ దిమ్మకు సైతం ముసుగులు కట్టారు. పార్టీల ఫ్లెక్సీలు తొలగించారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలలో శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఉన్నతాధికారుల ఆదేశంపై అమలు చేశారు. ప్రదర్శనలు ఇతర ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు అమలు చేసేందుకు అధికారులు ముందుగానే ఆయా రాజకీయ పార్టీల నేతలకు సమాచారం ఇచ్చారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జీవితంలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి ఎంపీడీవో గా పని చేస్తున్న ఇక్బాల్ హుస్సేన్ పదవీ విరమణ కార్యక్రమం జడ్పి కార్యాలయ ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఎంపీడీవో ఇక్బాల్ హుస్సేన్ పదవి విరమణ సందర్భంగా శాలువాతో భార్య భర్తలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమే కానీ పదవి, విరమణ అయ్యే ముందు 37 సంవత్సరాల్లో ఉద్యోగ రీతిలో ఎలాంటి మచ్చ లేకుండా పని చేసి ఒక జూనియర్ అసిస్టెంట్ గా నియామకమై ఎంపీడీవో గా పదవీ విరమణ పొందటం, వారు బీసీ కార్పొరేషన్ లో పనిచేసిన ఎక్కడ పని చేసిన పదవికి వన్నెతెచ్చే విధంగా సైలెంట్ గా ఉండే పని చేసేటువంటి వ్యక్తి అని ఎమ్మెల్యే కొనియాడారు. పదవిలో ఉన్నప్పుడు ఏ ఉద్యోగ అవకాశాన్ని బట్టి మీ యొక్క వృత్తిలో ప్రజలకు సేవ చేసేటటువంటి ఒక దృక్పథం ఆలోచన ప్రతి ఒక్క ఉద్యోగులు కలిగి ఉండాలని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు నవ్వుతూ జవాబు చెప్పే విధంగా ప్రజల సమస్యలను పరిష్కరించే దిశలో ఉండే విధంగా పనిచేయాలని, 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎలాంటి మచ్చ లేకుండా పదవి విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ, తహసిల్దార్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు చల్లూరి మధు, పిప్పాల రాజేందర్, బుర్ర కొమురయ్య, దాట్ల శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

## కుష్టు రహిత జిల్లాగా మార్చాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు స్పర్శ్ లెప్రసీ అవగాహన ఉద్యమ కార్యక్రమాన్ని ములుగు జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద జెండా ఊపి కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమ ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి కుష్టు రహిత ములుగుగా మార్చాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు 30వ తేదీ జనవరి నుండి 13వ ఫిబ్రవరి వరకు ఇంటింటి సందర్శన భావంచి అనుమానితులున్న స్పర్శ లేని మచ్చలున్న వ్యక్తులను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులు పంపిణీ చేసి చికిత్స అందించాలని డాక్టర్ చంద్రకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్, డిపిఎంఓ సాంబయ్య, సంజీవరావు, పర్యవేక్షకులు దేవేందర్, నిర్మలా మేరీ, దేవమ్మ, కమల, పుష్పకుమారి, మేరీ, రాయినిగూడెం ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వెంకటాపురం సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ




**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి ఆధ్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా పక్షోత్సవాల్లో భాగంగా ర్యాలీ, అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, హెల్త్ సూపర్వైజర్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మి, పల్లెదావఖానా సిబ్బంది సాయిశ్రీ, సిరి, సతీష్, ఉపేంద్ర, సరిత, అఖిల, తరణి, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి



**ప్రజాపక్షం/నెక్కొండ:** శాంతికి ప్రతిరూపం మహాత్మా గాంధీ అని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జాతిపిత అని ముద్దుగా పిలుచుకునే మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, తదితరులు పోలీస్ స్టేషన్ ముందు ఉన్న మహాత్మ గాంధీజీ విగ్రహానికి వేరువేరుగా జరిగిన కార్యక్రమాలలో పూలమాలలు వేసి నివాళులర్పించి ఆనాటి స్వతంత్ర సమర పోరాటంలో శాంతియుతంగా ఎన్ని పోరాటాలు చేశారొ అని వారు గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో సైతం మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుంటే ఏదైనా సాధించవచ్చని వారు అన్నారు.



**ప్రజాపక్షం/రాయపర్తి:** జాతి పిత మహాత్మా గాంధీ చూపించిన అహింసా మార్గంలోనే ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు, ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కేశపురం గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గాజుల వెంకన్న, దుశారీ నర్సయ్య, చిలుముల నర్సయ్య, ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బండపల్లి వెంకటయ్యలు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా గురువారం మృతుల కుటుంబాలకు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, రాయపర్తి పాక్స్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఎలామంచి శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, చిలుముల యాకయ్య, యాదగిరి రెడ్డి, బొడ్డు రంగయ్య, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మౌనం పాటిస్తున్న బల్దియా ఉద్యోగులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో ఏర్పాటుచేసిన కార్యర్యక్రమంలో కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ రాజేస్, జేఏఓలు సరిత్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా సౌకర్యాని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్ డివిజన్ ఐపి సుచెందర్ అన్నారు. నర్సంపేట పోస్ట్ ఆఫీస్ లో చెన్నారావుపేట మండలానికి చెందిన నలమాస వెంకటేశ్వర్లు 520 లతో రూ.10 లక్షల పోస్టల్ ప్రమాద బీమా పాలసీని తీసుకోవడం జరిగింది. ప్రమాదవశాత్తు ఇటీవల జరిగిన ఒక యాక్సిడెంట్లో వెంకటేశ్వర్లు గాయాలపాలై 90శాతం పక్షవాతానికి గురికావడం వలన అతనికి రూ. 9 లక్షల ప్రమాద బీమా ను వారి కుటుంబానికి గురువారం అందించారు. ఈసందర్భంగా నర్సంపేట ఐపి సుచెంధర్,ఐపిపిబి మేనేజర్ సంపత్ లు మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో ఐపీపీబి బ్యాంక్ ద్వారా వివిధ రకాల ప్రమాద బీమాలు (10లక్షలు, 15 లక్షలు) ఉన్నాయని, పోస్టల్ ప్రమాద బీమాలను సద్వినియోగం చేసుకోవడం వలన అనుకోని ప్రమాదాలు ఏమైనా జరిగినపుడు కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉపయోగపడుతుందన్నారు. తక్కువ ప్రీమియం తో ఎక్కువ బెనిఫిట్ ఉందన్నారు. రూ.10 లక్షల బీమా ప్రీమియం 520లు, రూ.15 లక్షల ప్రీమియం 799/ వివిధ రకాల కంపెనీ లు తక్కువ ప్రీమియం తో ప్రమాద బీమాని అందిస్తున్నాయన్నారు. ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రమాద బీమా కి సంబంధించిన వివరాల కోసం దగ్గరలోని పోస్ట్ ఆఫీసును సందర్శించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ పోస్ట్ మాస్టర్ సురేష్, ఐపిపిబి స్టాఫ్ సునీత, దివ్య, పోస్టల్ అసిస్టెంట్స్ రాజన్, కోటేశ్వర్, ఎంఒ లు వీరభద్రయ్య, అశోక్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీసాయి కోల్డ్ స్టోరేజ్ ప్రారంభించిన త్రిదండి చిన్న జీయర్‌స్వామి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రముఖ వ్యాపారవేత్త చల్లా శ్రీనివాస్‌రెడ్డి ఏనుమాముల రెడ్డిపాలెం రోడ్డులో నూతనంగా నిర్మించిన లక్ష్మీసాయి కోల్డ్ స్టోరేజీని గురువారం త్రిదండి చిన్న జీయర్‌స్వామి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీసాయి కోల్డ్ స్టోరేజీలో వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, గౌరవ ప్రధాన కార్యదర్శి మడూరి వేదప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లె సంపత్, కాటన్ సెక్షన్ అధ్యక్షుడు చింతపల్లి వీరారావు, అడ్తి సెక్షన్ అధ్యక్షుడు ఎన్‌రెడ్డి లింగారెడ్డి, కోల్ట్ స్టోరేజ్ సెక్షన్ అధ్యక్షుడు కంభంపాటి శ్రీధర్, చల్లా దామోదర్‌రెడ్డి, ఛాంబర్ సభ్యులు పాల్గొని చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు పొంది ఎంతో అనుభవంతో నూతన టెక్నాలజీ ఉపయోగించి కోల్డ్ స్టోరేజ్ రైతులకు ప్రయోజనకరంగా ఉంటూ దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

## రోటరీ క్లబ్ హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాంప్

**ప్రజాపక్షం/కాజీపేట్:** మండలం బట్టుపల్లి గ్రామంలో గురువారం రోజున రోటరీ క్లబ్ అఫ్ హనంకొండ మరియు హెల్త్ ప్లస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఉచిత క్యాంప్ నిర్వహించడం జరిగినది రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షారు ప్రభాకర్ మాట్లాడుతూ సరైన పోషకాహారం తీసుకోకపోవడం, పని ఒత్తిడి, ఆలసట, మానసిక సమస్యల కారణంగా మహిళలను ఇటీవల కాలంలో అనేక ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. ప్రధానంగా గైనిక్ సమస్యలతో ఎక్కువ మంది బాధపడుతున్నారు. స్త్రీలలో వచ్చే గైనిక్ సమస్యలు,బట్టి టెస్టులు చేయించుకోవాలనీ అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గైనకాలజిస్ట్ మేడం అమితా అల్గోజు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పంచడం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా జనవరి మాసాన్ని గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నారు. మహిళల్లో క్యాన్సర్ అనగానే ముందుగా గుర్తొచ్చేది రొమ్ము క్యాన్సరే. ఆ తర్వాత సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్). నిజానికి, గర్భాశయ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్ హెచ్ ఓ) గుర్తించింది. ఇక మన దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 ఏళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోంది. ఎక్కువ ఈ వైరస్‌ను గుర్తించి నివారించకపోతే ఇది గర్భాశయ క్యాన్సర్‌కు దారి తీస్తుంది. అదే సరైన సమయంలో దీన్ని గుర్తిస్తే గర్భాశయ క్యాన్సర్‌ను సులభంగా నివారించవచ్చునని మహిళలందరికీ అవగాహన కల్పించడం జరిగినది మహిళలందరికీ ఉచితముగా టెస్టులు చేయించి మందులు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు స్వామి, సదానందనం రోటరీ క్లబ్ సభ్యులు మాదాల సతీష్, చారి, వేణు, కుమార్, కార్తీక్, సతీష్, ఆర్ పి లు విజయ లక్ష్మి ,జ్యోతి,శ్రీలత, శృతి, తదితరులు పాల్గొన్నారు

## పే స్కేలు అమలు చేయండి.. పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ప్రజాపక్షం/కమలాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపే స్కేలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ సంవత్సర కాలం గడిచినప్పటికీ పే స్కేల్ ఇంకా అమలు చేయలేదని, గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని ఏపీఓ రమేష్, బీసీ కార్తీక్, టీఏఎస్ వెంకట్రాం రెడ్డి, మానస, శ్రీనివాస్, కొమురయ్య, ఎమ్ సిఓఎస్ ప్రవీణ్, కవిత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి ఉద్యోగులకు గత కొంత కాలం నుండి వేతనాలు ఆలస్యంగా వస్తున్నాయని, ఇంకా ఈ నెలతో 3 నెలల వేతనం పెండింగ్ లో ఉన్నాయని, వేతనాలు లేకుండా జీవనం గడపడం చాలా కష్టంగా ఉన్నది తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామనీ, స్కూల్ ఫీజులు, వంట సామాన్లు, ఇంటి కిరాయి, కరెంట్ బిల్లు, పాల బిల్లు, నెల నెలఈఎమ్ ఐలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఫీసుకు వెళ్లాడానికి పెట్రోల్ డబ్బులు లేక, ఆటో ఛార్జీలు లేవనీ తెలిపారు. గత 20 రోజులలో సెలవు దినాలలో కూడా ఇచ్చిన టార్గెట్లు కూడా పూర్తి చేశారని, రాత్రింబవుళ్ళు నిద్రలు లేక పనిచేసిన భరోసా లేకుండా పోయింది అన్నారు. జీతాలు లేక మనస్తాపానికి గురై చనిపోతున్నారన్నారు. జీతాలు ఇవ్వలేని యెడల ఉద్యోగం చేసే పరిస్థితిలో లేరని. ఇదే విధంగా కొనసాగితే నిరసనలతో తమ ఆవేదనను వ్యక్తం చేస్తామని తెలిపారు. ఇంకా అడ్మిన్ బిల్లులు పెండింగ్ లో ఉన్నవని విడుదల చేయలేదని, పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కలసి విన్నవించుకున్నారని. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పే స్కేలు అమలు చేసి పెండింగ్ లో ఉన్న 3 నెలల జీతాలు విడుదల చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సిసి కెమెరాలు వ్యతిరేకిస్తూ వినతి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిథి:** ఇంటర్ ప్రాక్టికల్స్‌కు సిసి కెమెరాలు వ్యతిరేకిస్తూ జిల్లా ఇంటర్ విద్యాధికారికి ప్రైవేటు కళాశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో మొదటిసారిగా ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఆర్థికంగా దెబ్బతిని బిల్డింగులకు కిరాయి కూడా ఇచ్చుకోలేని పరిస్థితిల్లో సిసి కెమెరాలు ఇంటర్ బోర్డు నిర్ణయించిన ప్రకారం ఏర్పాటు చేసుకోవాలంటే లక్షల్లో ఖర్చు అవుతుందని వినతిపత్రంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్(టిఆర్‌జెఎంఎ) ఆధ్వర్యంలో దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సిసి కెమెరాల ఏర్పాటు నిబంధనను వెనక్కి తీసుకోవాలని వారు వినతి పత్రంలో ఇంటర్మీడియల్ విద్యా మండలికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం వికాస్ జూనియర్ కాలేజీ నుండి బిక్కి వెంకటేశ్వర్లు, సమత జూనియర్ కాలేజీ నుండి రఘునాథరెడ్డి, నలంద జూనియర్ కళాశాల నుండి శ్రీపాల్‌రెడ్డి, హర్ష ఒకేషనల్ కాలేజి నుండి మల్లేశం, శ్రీచైత్య ఒకేషనల్ కాలేజీ నుంచి మోజెస్, పులిపాటి ఒకేషనల్ నుండి కరస్పాండెంట్ సంధ్యారాణి, ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార తాగూర్ జూనియర్ కళాశాల నుండి మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పేద పిల్లలకు సహాయం

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** ములుగు జిల్లా ఏటూరు నాగారం, వాజేడు, వెంకటాపురం మండలాలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో వెంకటాపురం మండలంలోని వీరభద్రపురం, పాత్రపురం, ఉప్పెడు, వీరాపురం, విఆర్‌కెపురం, వెంకటాపురం, మరికాల, కొత్తూరు, మరికాల, రామకృష్ణపురం గ్రామాలలోని వెయ్యి మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేశారు. వెంకటాపురం మండల పరిషత్ పాఠశాలలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు, జంతికలు ఆటబొమ్మలు, తినుబండారాలను వెంకటాపురం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ కొప్పుల తిరుపతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి విద్యావంతులై, ఉన్నత శిఖరాలకు వెళ్ళాలని, మధ్యలో ఏమాత్రం చదువుని మానేయవద్దని, చలికాలంలో నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఇటువంటి సహాయాన్ని అందిస్తునటువంటి సంస్థకు అభినందనలు తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, సమస్త నాయకులకు ఎస్ఐ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది మురళీధర్‌రెడ్డి, సతీష్, పాఠశాల ఉపాధ్యాయురాలు జీవన జ్యోతి, గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముర్రం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐ శ్రీనివాసులు కలిసిన కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్నాయిల శ్రీనివాస్ ఇటీవల బదిలీపై నెక్కొండకు వచ్చారు గురువారం రోజు శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్ర సమితి నేతలు వేరువేరుగా కలిసి శాలువా లతో సన్మానించారు. సిఐ శ్రీనివాసులు కలిసిన వారిలో కాంగ్రెస్ నేతలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ కార్యదర్శి రాచకొండ రఘుసింగం ప్రశాంత్, కొల్లి సుబ్బారెడ్డి, వీరితోపాటు భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇదినూరి యాకయ్య, నెక్కొండ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు లింగాల వెంకన్న, లావుడియ హరికిషన్, నెక్కొండ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొనిజెటి బిక్షపతి, నెక్కొండ మాజీ ఉప సర్పంచ్ వీరభద్రం, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గుర్రం అజయ్



ప్రజాపక్షం/ నర్సంపేట: పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన గుర్రం అజయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ప్రైవేట్ కార్పొరేట్ వ్యవస్థలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ పాఠశాలలపై, కళాశాలలపై దూర దృష్టి పెడుతూ ప్రభుత్వ వ్యవస్థను నాశనం చేస్తున్న పరిస్థితి మన కళ్ళముందు కనబడుతుందన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను ఫీజు రియంబర్స్మెంట్స్‌ను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్‌యూ పెద్ద ఎత్తున అధికార భవనాలను ముట్టడిస్తామని వారు పిలుపునిచ్చారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజి వర్ధంతి



ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని వడ్డెగూడెం, జాఫర్‌గఢ్ గ్రామంలో ఉన్నటువంటి గాంధీజీ విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మగాంధి వర్ధంతి పురస్కరించుకుని మండల కేంద్రంలోని గాంధీజి విగ్రహానికి ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యుగంధర్ మాట్లాడుతూ గాంధీజి కలలుగన్న ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమేశ్వర్, అశోక్, శ్రవణ్‌కుమార్, సోమన్న, నాగరాజు, సంతోష్, శ్రీనివాస్, రాజు, చలమయ్య, కృష్ణమూర్తి, రాజ్‌కుమార్, పట్టూరి రవి, రామయ్య, సతీష్ పాల్గొన్నారు.

## పాపయ్య మృతి పార్టీకి తీరనిలోటు

ప్రజాపక్షం/పాలకుర్తి: దర్దేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పాపయ్య మృతి పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాడెం రవి తండ్రి తాడెం పాపయ్య అనారోగ్యంతో మృతిచెందగా గురువారం దయాకర్‌రావు పాపయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపయ్య గతంలో పార్టీకోసం పనిచేశాడన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటానని ఆయన తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్, జలగం అంజయ్య, పాము శ్రీనివాస్, కదుదుల కరుణాకర్ రెడ్డి, మురళీరావు, గాదెపాక శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు సారంగపాణి, నాయకుడు రాజు ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ





ప్రజాపక్షం/వాజేడు: ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారులు డాక్టర్ కొమరం మహేందర్, డాక్టర్ మధుకర్ ల ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ విజయ, ఎంఈఓ వెంకటేశ్వరరావు, డీపీఎంఓ సత్యనారాయణ లు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సమావేశంలో గురువారం పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు మహేందర్, మధుకర్ లు మాట్లాడుతూ, మహాత్మ గాంధీ వర్ధంతి రోజున యాంటీ లెప్రసీ డే జరుపుకుంటామని, కుష్టు వ్యాధి ప్రాథమిక లక్షణాలైన స్పర్శ లేని రాగి రంగు, గోధుమ రంగు మచ్చలు ఉన్న వారిని ఆశా కార్యకర్తల ద్వారా గుర్తించి నిర్ధారించిన తర్వాత చికిత్స చేస్తామని, వ్యాధి ప్రాథమిక దశలో గుర్తిస్తే అంగ వైకల్యం కలగకుండా నివారించ వచ్చని, గ్రామాలలో సర్వే నిర్వహిస్తూ ప్రజలకు స్పర్శ, కుష్టు వ్యాధులపై అవగాహన కల్పించి, అపోహలు తొలగించాలని వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు తగుచూచనలు చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలలో కుష్టు వ్యాధి బారిన పడినవారిని గుర్తించి వారికి మందులను అందించేందుకు, కుష్టు వ్యాధిగ్రస్తులను ఈనెల 30వ తారీకు నుండి ఫిబ్రవరి 13వ తారీకు వరకు ప్రతి గ్రామపంచాయతీలో ఆశా కార్యకర్తల ద్వారా సర్వే నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం కుష్టు వ్యాధి గురించి అవగాహన కొరకు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల నుండి హనుమాన్ సెంటర్ వరకు వైద్య సిబ్బందితో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించి కుష్టు వ్యాధి నిర్మూలనకై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు వెంకటరమణ, కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ లు చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, ఏఎన్ఎంలు నాగేంద్ర కుమారి, లలిత కుమారి, అనూష, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు కాలువను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/రఘునాథపల్లి: స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో మండలంలోని కోడూరు గ్రామ చెరువును నింపేందుకై కోతుల బాధ నుండి కోడూరు గ్రామ చేరువకు వచ్చే కాలువను గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి కలిసి గ్రామానికి చేరుకుని కాలువను పరిశీలించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చాగంటి అంజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోడూరు గ్రామానికి రూ.10లక్షల సీసీ రోడ్డు పనులు మంజూరు చేయడం జరిగింది.అదేవిధంగా కోడూరు గ్రామం నుండి చీటూరు వెళ్లే రోడ్డు విషయాన్ని ఎమ్మెల్యే కడియం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నాలుగేళ్లలో కోడూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలో రైతు ఆత్మహత్యలు లేవు



ప్రజాపక్షం/సంగెం : మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు ఆత్మహత్యలు లేవు..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సుమారు 420 మందికి పైగా రైతు ఆత్మహత్యలు జరిగాయి.రైతు ఆత్మహత్యలు జరగకూడదని,రైతులకు భరోసా కల్పించాలనే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.మండలంలోని పల్లారుగూడ గ్రామంలో అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు బానోతు తిరుపతి కుటుంబాన్ని నేడు కమిటీ సభ్యులు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారు పరామర్శించే కార్యక్రమం ఉండే..కానీ ఈ పర్యటన జరిగితే మండలంలో కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని బయపడి పోలీసు అధికారులపై ఒత్తిడి తెచ్చి పర్యటనకు ఎన్నికలకోడ్ అనే సాకుతో అనుమతి నిరాకరించారు.ప్రజలు అంతా గమనిస్తున్నారు.మీరు ఇచ్చిన 420 దొంగ హామీలు.. చేస్తున్న మోసాలు.వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరుపాల్గొన్నారు

## ఉత్తమ సేవలను గుర్తించి కలెక్టర్ అవార్డుల ప్రధానం



ప్రజాపక్షం/రఘునాథపల్లి : ప్రభుత్వ అధికారులుగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకుగాను రఘునాథపల్లి తహశీల్దార్ మహ్మద్ మొసిన్‌ను ప్రభుత్వం గుర్తించి గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా తహశీల్దార్ ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. అదేవిధంగా రఘునాథపల్లి డిప్యూటీ తహశీల్దార్ చుంచు శంకర్, కంప్యూటర్ ఆపరేటర్ కవిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే హెల్త్ అసిస్టెంట్ ఏసీరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిలను ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించి ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ వారికి అందజేయడం జరిగింది.

## లెప్రసీని సమూలంగా రూపుమాపాలి



ప్రజాపక్షం/జనగామ టౌన్: లెప్రసీని సమూలంగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ లోని జెడ్పీ హైస్కూల్‌లో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ముందుగా మౌనం పాటించి కుష్టివ్యాధి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి 5 శాతం ఉందని దాన్ని కూడా సమూలంగా రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్, డాక్టర్ రవీందర్ గౌడ్, పరుశురాం, దేవిక, వనజ, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి యుద్ధ భేరి సభకు మద్దతు తెలిపిన మెపా రాష్ట్ర కమిటీ



ప్రజాపక్షం/నర్సంపేట : బిసి యుద్ధ భేరి సభకు మద్దతు తెలుపుతున్న మెపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు ముదిరాజ్ , నీరటి రాజు ముదిరాజ్ అన్నారు.మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ సూచన మేరకు బీసీ నేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హనుమకొండ లోని ఓ ప్రైవేట్ హోటల్ లో కలిసి ఫిబ్రవరి 2 ఆదివారం నాడు హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగే బిసి యుద్ధ భేరి సభకు మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ కులాల ప్రాతినిధ్యంతో ఘనంగా నిర్వహించనున్న ఈ బీసీ మహా గర్జనకు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, శ్యామ్, వినోద్, రామకృష్ణ, రమేష్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు

## మహాత్మగాంధీ వర్ధంతి



ప్రజాపక్షం/రఘునాథపల్లి: మహాత్మగాంధీ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్టేషన్ ఆవల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాదెపాక మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు



ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట లోని ఊర చెరువు కట్ట మీద ప్రమాదకరమైన మూల మలుపు ఉంది అయితే గుర్తుతెలియని ఒక కారు బుధవారం రాత్రి అదుపుతప్పి పంట పొలాల్లోకి పల్టీలు కొట్టిన దృశ్యం గురువారం ఉదయం గ్రామస్తులు గమనించి పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలో ఎవరు గాయపడ్డారో తెలియని పరిస్థితి, ఇప్పటివరకు ఎవరు పోలీసులకు ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ మహేందర్ తెలిపారు. చెరువు కట్టపై ఉన్న మూల మలుపు చాలా ప్రమాద కరమైందని గతంలో ఈ చోటులో చాలా వాహనాలు పడ్డాయని గ్రామస్తులు తెలిపారు. అధికారులు దృష్టి సారించి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపెట్టాల్సిన తప్పని పరిస్థితని లేనియెడల ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయని ప్రయాణికుల ప్రాణాలు పోతూనే ఉంటాయని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## నివాళులు అర్పించిన నాయకులు



ప్రజాపక్షం/తరిగొప్పుల: గాంధీజి చూపించిన మార్గంలోనే ప్రతి ఒక్కరు నడవాలని మండల అధ్యక్షుడు జీడిగం బిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బెజగం లక్ష్మి నారాయణ, జోన్ చైర్మన్ మాశెట్టి వేణుగోపాల్, జిల్లా వాసవి సేవా కోశాధికారి నాగబండి రామ రాజేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు జీడిగం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ గా బిర్రు శ్రీనివాస్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపల్ నూతన కమిషనర్ గా బిర్రు శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన కమీషనర్ టి.రాజేశ్వర్ ఇటీవల బదిలీల్లో భాగంగా వరంగల్ నగరపాలక సంస్థకు బదిలీ అయ్యారు. ఆస్థానంలో నూతన కమిషనర్ గా బిర్రు శ్రీనివాస్ విధుల్లో చేరారు. నూతనంగా మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన బిర్రు శ్రీనివాస్ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్ ఎల్ విజయలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇది ఇలా ఉంటే గతంలో భూపాలపల్లి కమిషనర్ గా గతంలో శ్రీనివాస్ పనిచేశారు. మళ్లీ రెండవసారి కమిషనర్ గా భూపాలపల్లికి రావడం జరిగింది.

## తాత్కాలిక రోడ్డ నిర్మాణం కోసం రైతులతో సమావేశం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ కాళేశ్వరం రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతీ పుష్కరాలకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా గోదావరి నదీ ఒడ్డున పుష్కర ఘాట్ నుండి ప్రధాన ఘాట్ వరకు, విఐపి ఘఘాట్ నుండి 108 లింగాల దేవాలయం వరకు నిర్మించే తాత్కాలిక రోడ్డు నిర్మాణం కోసం లీజు వశయమై రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్,డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ,గ్రామ కార్యదర్శి,రైతులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళను సందర్శించిన లండన్ దేశస్థుడు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను గురువారం లండన్ కు చెందిన రోజ్ మెల్విన్ సందర్శించారు. ఆయన కాకతీయుల ఆలయాలపై పరిశోధన చేస్తూ హనుమకొండ వేయి స్తంభాల గుడి ఫోర్ట్ వరంగల్ రామప్ప దేవాలయం తో పాటు గణపురం కోటగుళ్లను సందర్శించి వాటి చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కాకతీయుల శిల్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు. ఆయన వెంట పర్యటక శాఖ అసిస్టెంట్ ప్రమోషన్ అధికారి, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ తదితరులు ఉన్నారు.

## బిచ్చానాయక్ కుటుంబానికి మాజీ ఎంపి కవిత పరామర్శ

**ప్రజపక్షం/గూడూరు:** తెలంగాణ ఉద్యయమకారుడు బిఆర్ఎస్ నాయకులుబిచ్చయ్య నాయక్ ఇటీవల మృతి చెండంతో మమబూబాబాద్ మాజీ ఎంపి మాలోత్ కవిత పరామర్శించారు. గూడూరు మండలం మచ్చర్ల గ్రామం రేగడి తండాలో స్వగ్రామానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ ఎంపి కవిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, పర్కాల శ్రీనివాసరెడ్డి, ముత్యం వెంకన్న, యాళ్ళ మురళీధర్‌రెడ్డి, మహబూబ్ పాషా, సంపత్‌రావు, సురేందర్, పొన్నల యుగేందర్, నారాయణసింగ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల పోస్టర్ ఆవిష్కరణ

### సినీ గేయరచయిత మిట్టపల్లి సురేందర్



**ప్రజాపక్షం/చిట్యాల:** చిర్రా చిటికె డప్పులతో మాదిగ జాతి బిడ్డలు ప్రతి ఒక్కరు బయలుదేరాలని సినీ గేయ రచయిత నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో గురువారం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, నేరెళ్ల ఓదెలు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దొడ్డి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంది అవార్డు గ్రహీత సినీ గేయ రచయిత మిట్టపెల్లి సురేందర్ హాజరై పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడుతూ, లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమనికి ఫిబ్రవరి 7వ తారీకున హైదరాబాదులో జరగబోయే సభకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల నాయకులు అందరూ దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో ఈ సభను ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయలని మిట్టపల్లి జాతి బిడ్డలను కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు పుట్ట బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కటుకూరి మొగలి, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు జేరిపోతుల ఓదెలు, ఎమ్మార్పీఎస్సీ జిల్లా కళాబృందం జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ జిల్లా జానపద గేయ రచయిత దాసారపు నరేష్, ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్, మిట్టపల్లి మిత్రమండలి అధ్యక్షులు పుల్ల సతీష్, మొలుగూరి వంశీ, ఆరెపల్లి తిరుపతి, గోల్కొండ కుమార్, కలికోట రాజపోశయ్య, డప్పు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** ఆశా వర్కర్లకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం ములుగు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జికి వినతిపత్రం సిఐటియూ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో ప్రజలకు వైద్యారోగ్య సేవలు అందిస్తున్న ఆశావర్కర్లను ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ స్కీం క్రింద నియమించారని వీరు ప్రభుత్వ ఉద్యోగులుగా ఇప్పటికి గుర్తించబడలేదని అన్నారు. వీరికి పారితోషకాల పద్ధతిలోనే తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఆశాలందరూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేద మహిళలు అన్నారు. అందరూ దారిద్ర్యరేఖ దిగువన ఉన్న వారేనని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకపోవడానికి ఆశా వర్కర్ కాబట్టి ఇవ్వలేమని చెప్పడం సరైన పద్ధతి కాదనానరు. ఇల్లు లేని అర్హులైన ఆశాలను గుర్తించి ఇప్పటికైనా ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా పెన్షన్లు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, సిహెచ్ మంజుల, జి రమాదేవి, కవిత, సంధ్య, ఈశ్వరి, కేతా, రజిత, సౌజన్య, శోభ, వాణి, సరోజన, తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్ల వితరణ



**ప్రజాపక్షం/హాసన్‌పర్తి :**మార్చిలో జరగబోయే పదవ తరగతి విద్యార్థుని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్ల పంపిణీ చేశారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి65వ డివిజన్ లోని ఎల్లాపూర్ గ్రామ ప్రభుత్వ జ.డ్. పి .హెచ్. స్ పాఠశాల పదవతరగతి విద్యార్థిని, విద్యార్థుల కోసం మానవత్వ దృక్పథంతో ఎర్ర .ప్రకాష్, గంగిళ్ళ. మధుసూదన్ రెడ్డి, గోలి. వెంకట రంగారెడ్డి లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్ సమక్షంలో పదవ తరగతి విద్యార్థిని ,విద్యార్థులకు వార్షిక పరీక్షలకు అవసరమైన సామాగ్రి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని మన పాఠశాలకు ,మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇంతవరకు చదివిన పాఠ్య పుస్తకాలలోని సిలబస్ మననం చేసుకొని ఏకాగ్రతతో పరీక్షలు రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలు రాయబోయే విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్ల ను పంపిణీ చేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర. ప్రకాష్, గంగిళ్ళ. మధుసూదన్ రెడ్డి, గోలి. వెంకట రంగారెడ్డి. రిటైర్డ్ ఉపాధ్యాయులు వెలుసోజ్. మురళీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో గోలి మైసమ్మ మరణించడంతో వారి కుమారుడు గోలి వీరస్వామికి గురువారం ఆది జాంబవ పురుషుల పొదుపు సంఘ సభ్యులు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, కారోబార్ సుధాకర్ మాదిగ,దితరులు వున్నారు.

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మండల కేంద్రానికి చెందిన గంధం యాకూబ్ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటూ చికిత్స పొందుతుండగా గురువారం విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



## యుద్ధనౌకకు పద్మశ్రీ పట్ల బండి అర్థం లేని మాటలు విడ్డూరం



**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రజాయుద్ధ నౌక గద్దరన్నకు పద్మ శ్రీ అవార్డు ప్రకటించడం పట్ల కేంద్ర హోమ్ శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వాక్యాలు సరైనది కాదని చిట్యాల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తీవ్రంగా ఖండించారు. పద్మశ్రీ పట్ల బండి అనుచిత వాక్యాలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ మాట్లాడుతూ, తన గానంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచిన ప్రజాయుద్ధ నౌక గద్దరన్నపై బండి సంజయ్ విమర్శించడం హాస్యాస్పదమని ఇప్పటికైనా కేంద్రం స్పందించి కేంద్ర క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేసి తెలంగాణ నుండి ప్రతిపాదించిన యుద్ధ నౌక గద్దర్ కి పద్మ శ్రీ అవార్డును ప్రకటించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు బొమ్మ చంద్ర కిరణ్, గోల్కొండ నాగరాజు, అల్లంరాజు, మెరుగు వెంకటేష్, శ్రీకాంత్, సుమన్, రమణకుమార్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి సన్మానం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** సమాజంలో ఉపాధ్యాయుడిది అత్యున్న స్థానమని, విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదినప్పుడు చిన్నతనంలో తనకు విద్య నేర్పిన గురువులను జీవితాంతం గుర్తుంచుకుంటారని అదే గురువుకు ఉన్న స్థానమని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్త రెడ్యాల ఎంపి యుపిఎస్‌పాటశాల ఉపాధ్యాయుడు దుగ్గి వెంకన్న పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి ఎన్నిటికీ గౌరవం లభిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ బాధ్యులు ఉపేందర్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పాఠశాల ఉపాద్యాయినులు విజయ, సరిరామ్, ఉమారాణి, రజిత, నవీన, ప్రత్యూష, ఉపాధ్యాయులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు..

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి జాతిపితను స్మరించుకోవడం జరిగింది. శాంతి అహింస సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వతంత్ర సంగ్రామాన్ని ముందుకు నడిపించిన భారత జాతి పితామహుడు అహింసమూర్తి మహాత్మా గాంధీ సేవలు తరతరాలకు ఆదర్శనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనగాని శివ కృష్ణ, గట్టు శ్రీధర్, మిల్కూరి శ్రీనివాస్, కిన్నెర కృష్ణమూర్తి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లం రాజిరెడ్డి, పుల్లూరు శ్రీనివాసరావు, డాక్టర్ మౌటం కుమారస్వామి, కంభంపాటి ప్రసాద్, ఆన్ కార్ అశోక్, మస్న చంద్రశేఖర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శనిగరపు రమేష్, కమలాపూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లా రమేష్, పుల్ల సునీల్, మాట్ల రాజేష్, ఒస్కుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలలోనూ అధికారులు వర్ధంతి వేడుకలు నిర్వహించారు, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కొనిశెట్టి మునిందర్, సంఘ సభ్యులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెనిశెట్టి పున్నమి చందర్, సింగరకొండ యుగేందర్, భూపతి రఘురాం, శివశంకర్, భద్రయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పక్షాన గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన 420 హామీలు నెరవేర్చలేక పతకాలు అమలు చేయడంలో విఫలమవ్వడంతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఇచ్చిన పిలుపు నేపథ్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట రమేస్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధిః** ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమయ్యిందని ములుగు మాజీ జడ్పి చైర్‌పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ జి విగ్రహాన్ని 420 హామీలపై ములుగు మాజీ జడ్పి చైర్‌పర్సన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు గాంధీజి వర్ధంతి సందర్భంగా ఆమె మొదట గాంధీజి విగ్రహానికి స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మోసపూరితమైన వాగ్దానాలు చేసి 420 రోజులు కావస్తున్న నేటికి అమలు లేదని కాంగ్రెస్ 420 హామీలు 420 రోజులని ములుగు జిల్లా వెంకటాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నిరసన వ్యక్తం చేసింది. గురువారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని గాంధీ మహాత్ముడు విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రజలకు క్షమాపనలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంప రాంబాబు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడవర్తి నరసింహమూర్తి, నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో భారత దేశ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి నెరవేర్చక 420 రోజులు అవుతున్న సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ




టీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** 420 హామీలు420 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనకు నిరసనగా మహబూబాబాద్ ఎంపి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహానికి విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వేలేరు :** జాతిపిత మహాత్మాగాంధి వర్దంతి సంధర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండలంఇచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు ఆద్వర్యంలో మండలబిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం వేలేరు మండలకేంద్రంలోని గాంధివిగ్రహానికి పూలమాలలవేసి నివాళులు అర్పించి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు,మాజీసర్పంచ్ కాయిత మాధవరెడ్డి,మాజీ వైస్ఎంపిపి సంపత్,మాజీకోఆప్షన్ సభ్యుడు జాని,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రివర్యులు దయాకర్ రావు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండలంలో గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన 420 హామీలను ఇస్తామని చెప్పి ఓట్లు దండుకొని ప్రభుత్వం గద్దెనెక్కి ఈ రోజుకు 420 రోజులు అవుతున్నా ఇప్పటివరకు ఏ ఒక్క పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక అతి తక్కువ సమయంలో వైఫల్యం చెందినాది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, సర్పంచిల ఫోరం అధ్యక్షులు సుంకర సాంబయ్య, మాజీ ఎంపీటీసీ గోడిశాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్



కోమండ్ల యెలెందర్ రెడ్డి, ఉప్పరపల్లి సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్నరావు, దేవస్థానం మాజీ చైర్మన్లు సిల్వర్ కుమార స్వామి యాదవ్, ఏరుగొండ వేణుగోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** నాలో ప్రాణం ఉన్నత వరకు పేదల పక్షాన కొట్లాడుతూనే ఉంటానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలో రావడానికి కాంగ్రెస్, రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు 420 మోసపూరిత హామీలిచ్చి అధికారంలో వచ్చి 420 రోజులు గడిచినా సందర్భంగా గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్ తూర్పులో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నివాళులర్పించిన అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రమేశ్‌బాబు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నర్సంపేట :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడి ఆదేశానుసారం నర్సంపేట BRS పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి రేవంత్ సర్కారుకు కనువిప్పు కలిగే విధంగా చూడాలని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజి ఎంపిపి నల్ల మనోహర్ రెడ్డిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, బండి రమేష్, మాజీ కౌన్సిలర్లు ఎండి పాషా, మండల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంగెం:** మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలో గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఎంపిటిసిలు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



**ప్రజాపక్షం/గూడూరు:**పేరుకు తగ్గట్టే హామీలు ఇచ్చి నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ నిరసన వెళ్ళగక్కింది. కాంగ్రెస్ ప్రబుత్వం ఎన్నకిల హామీల్లో భాగంగా 420 హామీలను ప్రకటించి 420 రోజులైనా హామీలను అమలుపర్చలేదని, ఇచ్చిన హామీలు పేరుకు తగ్గట్టుగా 420 ఉన్నాయని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, టౌన్ పార్టీ అధ్యక్షులు చిదురు వెంకన్న విమర్శించారు. గురువారం గూడూరు మండల కేంద్రంలో మహాత్మాగాధీ వర్దంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపర్చాలని డిమాండ్ చేస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రచార కార్యదర్శి భూక్యసరేష్‌నాయక్, ఎస్‌సిసెల్ మండల శాఖ అధ్యక్షులు బోడ ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్ లు అన్నారు. గురువారం వారు నర్సాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటే గా అమలు చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్ర ప్రయత్నం చేస్తున్నారని అలా చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి కి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ నాని గుర్తించుకోవాలని అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి నియోజకవర్గంలో మంచి పేరు ఉందని అన్నారు. ఓటమి చెందిన నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పై, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి పై వ్యక్తిగత విమర్శలు చేస్తే బిఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్. వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నాయకులు రషీద్, ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నాయకులు అజ్మత్, శివ ప్రసాద్ గౌడ్, నరేష్, రాజశేఖర్ గౌడ్, సతీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# కొత్త పట్టా పాస్‌బుక్ లకు రైతుబంధు వర్తింపులకు వినతి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులకు నూతన పాసుబుక్ వచ్చిన రైతుల అధికారులకు నిజాంపేట రైతు వేదిక లో కొత్తగా వచ్చిన పట్టా పాస్ బుక్స్ గల రైతుల నుండి బ్యాంక్ అకౌంట్స్ కలెక్ట్ చేయడం జరిగింది. మండలంలో కొత్త గా 723 పట్టా పాస్ బుక్స్ మంజూరు అయినవి. ఇప్పటి వరకు 491 రైతులు అకౌంట్స్ ఇచ్చారు. మిగిలిన 232 రైతులు కూడా వారి బ్యాంక్ అకౌంట్ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డ్, రైతు అకౌంట్ పాస్‌బుక్ జిరాక్స్ ఇవ్వలసిందిగా వ్యయసాధికారులు కొరడమైనది. 31 చివరి తారీఖు మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్, ఈ సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సోమలింగారెడ్డి, ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు.

# తిరుమల స్వామి నీ దర్శించుకున్న అసిస్టెంట్ కమిషనర్



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం చ ల్మెడ గ్రామంలోని శ్రీ తిరుమల స్వామి దేవాలయాన్ని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఆలయానికి వచ్చిన అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తిరుమల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ స్టార్ స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఎక్సైజ్ సీఐ రాణి, ఎస్సై విజయ్ సిద్ధార్థ లను శాల్వలతో ఘనంగా సన్మానించారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన టిఆర్ఎస్ నాయకులు

## ఆరు గ్యారెంటీలు, 420 హామీలు వెంటనే అమలు చేయాలని నిరసిస్తూ



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణం లో వివిధ గ్రామాల లోని కాగజ్ మద్దూర్, అచ్చంపేట్ గ్రామంలో మాజీ సర్పంచులు, టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ లతోపాటు, 420 హామీలు ఇచ్చి నేటికీ సరిగ్గా 420 రోజులు పూర్తి అయిన సందర్భంగా, వాళ్లు ఇచ్చిన హామీలలో కనీసం 10 కూడా అమలు కాలేదని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని పురస్కరించుకొని, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరుచుకుని ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలతోపాటు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయిముద్దీన్, శేఖర్, సత్యం గౌడ్, పంబల బిక్షపతి, మధుకర్ రెడ్డి, రాజేష్, సౌమ్య నాయక్, గణేష్, సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాఘ అమావాస్యకు ఏడుపాయల ఆదాయం 13.3 లక్షలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ భవాని క్షేత్రంలో మాఘ అమావాస్య స్థానాల జాతరకు 13 లక్షల 13 వేల 170 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ తెలిపారు. గత సంవత్సరం మాఘ అమావాస్య జాతరకు 10 లక్షల 75 వేల, 445 రూపాయల ఆదాయం రాగా ఈ ఏడాది మాఘ అమావాస్య పుణ్య స్నానాలకు జాతరకు దర్శనము, కేశఖండనము, ఒడిబియ్యం, అమ్మవారి ప్రసాదం, కలిపి 13 లక్షల 13 వేల 170 రూపాయల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది 2 లక్షల 37, వేల 725 రూపాయలు ఆదాయం అధికంగా వచ్చిందన్నారు. హుండీ లెక్కింపు చేసిన అనంతరం పూర్తి ఆదాయం వెల్లడిస్తామన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** పేదవారి కోసం ప్రభుత్వం ఆర్థికపరంగా అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు గురువారం అల్లాదుర్గం మండల కేంద్రంలో స్థానిక పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న పేదవారికి దావకాన ఖర్చులకు ఎంత ఉపయోగపడుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు 15 లక్షల 51500 రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విట్టల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, నర్సింలు, కొంక శ్రీశైలం, అభిలాష్ రెడ్డి, శ్రీకాంత్, సన్నప్ప, సదానందం బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు కృష్ణ గౌడ్

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి



సంవత్సరం దాటినా కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుపరచకుండా ప్రజలను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కృష్ణ గౌడ్ అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ మోసాల వైఖరికి నిరసనగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తూ ప్రజలను మభ్య పడుతుందని, గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని రైతులను ప్రజలను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌడ్, భూపాల్ రెడ్డి, తోట నరసింహులు, బబ్బూరి సత్యనారాయణ, చిన్నికిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 పథకాలు అమలు ఎప్పుడు

## -మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 420 హామీలు అమలుచేయక నేటికి 420రోజులు అవుతున్నాయని ఇప్పటికి పథకాలు అమలుచేయలేదని మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో గాంధీ మహాత్ముడి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 420 కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో రైతులందరు వ్యవసాయంపై ఆధారపడ్డారని, రైతుల సంక్షేమ పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేసి రైతులను ఆదుకోవడంలో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలుచేసేందుకు రైతుల పక్షాన బీఆర్ఎస్ నాయకులందరం పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి మహేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాండురంగం, యాదగిరిరెడ్డి, మాధవరెడ్డి, బూరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజి, కృష్ణ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయని మెదక్ డీఈఓ రాధా కిషన్ విద్యార్థులకు సూచించారు. పీఎం సిరి ప్రోగ్రాం లో భాగంగా అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, టైం టేబుల్ ఏర్పాటు చేసుకుని ప్రణాళిక బద్ధంగా చదివితే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులను ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలను శ్రద్ధగా విని చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మోటివేటర్ చేతిరాత నిపుణులు ఇజాజ్ అహ్మద్ విద్యార్థులకు ఇంగ్లీష్, తెలుగు. హిందీ భాషలలో అందమైన చేతిరాతను ఎలా రాయాలో బోధించారు. కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ్, ఎస్సై ప్రవీణ్ రెడ్డి,కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, జనార్ధన్, సంజీవయ్య, సత్య నారాయణ, వీరప్ప, గురు చరణం, శ్రీకాంత్, కృష్ణ రాజరత్నం, సంతోష్. దేవానంద్ తదితరులు ఉన్నారు.

# గడ్డం ప్రసాద్ కుమార్‌కు వర్గల్ క్షేత్ర ఆహ్వాన పత్రిక



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో ఫిబ్రవరి 3వ తేదీన జరగనున్న శ్రీ వసంత పంచమి (శ్రీ పంచమి) వేడుకల ఆహ్వాన పత్రికను గురువారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆలయ కమిటీ సభ్యులు దేవత ఓంకార్, మాలె శ్రీనివాస్, సోమేశ్వర్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి ప్రసాదం అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. కాగా వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ విద్యాధరి అమ్మవారిని దర్శించుకోనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

# మృతురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండల కేంధ్రానికి చెందిన బౌరంపేట ముత్తమ్మ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ మరణించగా గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా అంతయక్రియల సహాయార్థం రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేశ్, బిజిలిపురం సత్తయ్య, కములయ్యగారి వెంకటేశ్, లస్కర్, ఆంజనేయులు, మహ్మద్ సోను, పెద్దకోళ్ల భిక్షపతి, పెద్దకోళ్ల విక్రం తదితరులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అంతా కలిసి వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి నరేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, అర్కల రమేష్ ముదిరాజ్, అనంతారం వీరేష్ గౌడ్, నాయిని నందు గౌడ్, తేలు సుధాకర్, అనంతారం నరేష్ గౌడ్, చింపుల మురళి, తొంట శంకర్, యావపురం కృష్ణ, బోయిని అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అప్పుల బాధతో ఓ రైతు ఉరి వేసుకోని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దొమ్మాట కిష్టయ్య(50) అనే రైతు ఎడాది క్రితం కుమార్తె వివాహం కోసం రూ. 15 లక్షలు అప్పులు చేసినట్లు తెలిపారు. తనకున్న ఎకరన్నర భూమితో పాటు 7 ఎకరాలు కౌలుకు తీసుకోని వరి, పత్తి సాగు చేసినట్లు తెలిపారు. పంటల సాగులో ఆశించినంత దిగుబడులు రాక చేసిన అప్పులు పెరిగి పోతున్న క్రమంలో మనో వేదనకు గురై తన ఇంటి వద్దనే ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

- కలెక్టరేట్‌లో సంస్మరణ దినోత్సవం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులు సంస్మరను షహీద్‌దివాస్‌గా పాటిస్తూ జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి నేతృత్వంలో సంస్మరణ దినోత్సవాను నిర్వహించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లామనే సంకల్పాన్ని చాటుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ దేశానికి గాంధీ మహాత్వ అందించిన త్యాగాన్ని సిద్ధంతాలను స్మరించుకునే రోజు అని జనవరి 30 శహీద్ దివాస పాటిస్తున్నారని అన్నారు. గాంధీ చూపిన మార్గాలు ఈ నాటికి సమాజానికి అవసరమని అన్నారు. అన్ని శాఖల అధికారులు ,ఉద్యోగులు పాల్గొని సాతంత్రోద్యమ అమరలకు శ్రాద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ.పరమేష్, జిల్లా అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి ఆచరణ సాధ్యం కానీ హామీల ఇచ్చి తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు, మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు అంజి యాదవ్ యాదవ్ లు ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను అమలు చేసే బుద్ధి ప్రసాదించాలని మహాత్మా గాంధీ విగ్రహానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దశరథ్, జాగృతి జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మాజీ కోఆప్షన్ సయ్యద్, మోహన్ రాథోడ్, పవన్, సూర్య కుమార్, అశోక్ గౌడ్, నరసప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పంచమి రోజున వర్గల్ క్షేత్రం వద్ద పటిష్ట బందోబస్తు



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఫిబ్రవరి 3వ తేదీ, శ్రీ వసంత పంచమి సందర్భంగా ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు గజ్వేల్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. గురువారం శ్రీ విద్యా సరస్వతి ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ క్షేత్రాలను గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించి క్షేత్ర నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా భక్తుల ప్రత్యేక దర్శనం, సాధారణ దర్శనం, పార్కింగ్ ప్రదేశాలు, అక్షరాభ్యాస మండపాలను పరిశీలించారు. వసంత పంచమి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాగా భక్తులు పోలీసుల సూచనలు, సలహాలు పాటించి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని వెళ్లాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే తమ దృష్టికి తేవాలని వివరించారు.

## రోడ్డు భద్రత నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలి

సంగారెడ్డి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం రోజున సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో మహీంద్రా లాజిస్టిక్ కంపెనీ ,సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడానికి రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహన దారుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్ ఎస్.ఐ రాములు ఏ.ఎస్ ఐలు అజీముద్దీన్ లక్ష్మి నారాయణ ,మహమూద్ ఖాన్ హోంగార్డు ప్రభు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ,మహీంద్రా లాజిస్టిక్ కంపెనీ వారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఇద్దరు కూడా తెలంగాణలో బిజెపి బలోపేతాన్ని అడ్డుకుంటున్నాయని ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు. అనంతరం రంజోల్ గ్రామ శివారులోని సుబాస్ రెడ్డి పామ్ హౌస్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ భవిష్యత్తు బిజెపి తోనే సాధ్యమని త్వరలో జరగబోయే పట్టభద్రుల ,టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొందితే రాబోయే ఎన్నికలకు శుభ సూచకంగా మారుతుందన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిదర్‌రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి బిజెపినాయకులు ఎంజైపాల్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, సుభాష్ రెడ్డి ,బసవ రాజ్, పటేల్,శ్రీనివాస్‌గౌడ్ అశోక్ పటేల్ మల్లికార్జున్ పటేల్ పూల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అన్నారు.మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించి విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి చెవులో పువ్వులు పెట్టుకోని నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.

ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను డ్యామేజ్ చేసే కాంగ్రెస్ పాలన

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** కాంగ్రెస్ పాలన తీరు మార్చుకోవాలని,కాంగ్రెస్ పాలన తెలంగాణను డ్యామేజ్ చేసే విధంగా ఉందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ విమర్శించారు. అమలు గాని 5 గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ ఆరు గ్యారింటీలను 420 హామీలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసిచైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, టీఎన్‌జీవో మాజీ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి, నర్సింలు, మండల వరలక్ష్మి , డాక్టర్ శ్రీహరి , కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, వివిధ మండలాల మాజీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు టీఆర్ఎస్ నేతలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీ ఈటల రాజేందర్



**ప్రజాపక్షం/గజ్వేల్:** త్వరలో జరగనున్న గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంపి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణ శాఖ నూతన అధ్యక్షుడు మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలు, విధానాల పట్ల ఆకర్షితులవుతున్న వారి చేరికలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు మాద్దుర్ నరసింహ ముదిరాజ్, నాయిని సందీప్ కుమార్, మంద వెంకట్ ముదిరాజ్, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టుకు మరమ్మతుల పనులు చేపట్టిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో మురికి కాలువ కల్వర్టు కూలిపోగా, కాలనీ ప్రజలు సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో తాము పడుతున్న ఇబ్బందిని కాలనీ వాసులు స్థానిక ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో అయ్యప్ప నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ బాధ్యులు జంగం రమేష్ గౌడ్ నేతృత్వంలో గురువారం మరమ్మతు పనులను ప్రారంభించినారు. అయ్యప్ప నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మోతె వీరారెడ్డి, కోశాధికారి దుర్గం వేణు గోపాల్, సహాయ కోశాధికారి అలివేలు నారాయణ రెడ్డి, జంగం బలరాం గౌడ్, అభి, శరణప్ప పాల్గొనగా, తమ ఇబ్బందులు తొలగిపోవడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## తంగళ్ళపల్లి బాలవికాస వాటర్ ప్లాంట్‌కు అవార్డు ప్రదానం



**ప్రజాపక్షం/కోహెద:** సిద్దిపేట జిల్లా కోహెద మండలం,తంగళ్ళపల్లిలోని బాలవికాస వాటర్ ప్లాంట్‌కు గురువారం హన్మకొండలో జరిగిన బాలవికాస వాటర్ ప్లాంట్ల మహాసభలో అత్యుత్తమ వాటర్ ప్లాంట్ నిర్వహణ విభాగంలో అవార్డు రావడం జరిగిందని మాజీ ఎంపీటీసీ కోనే శేఖర్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ వివిధ రాష్ట్రాలతో పాటు మన రాష్ట్రంలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ల నిర్వహణ, వివిధ కార్యక్రమాల అమలు తీరు గురించి పలువురు వక్తలు ప్రశంసించారన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ కమిటీ అధ్యక్షులు వెల్ది రాజేశం, ఏరియా కోఆర్డినేటర్ నరేష్, ఏరియా సూపర్వైజర్ సుమన్, ఆపరేటర్ ధ్యాగల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## 420 రోజులైనా అమలుచేయకుండ మోసం చేస్తున్న కాంగ్రెస్

బిఆర్ఎస్ రాష్ట్రనేతలు రాజనర్సు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలిచ్చిన 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని 420 రోజులు పూర్తయిన అమలు చేయకుండ సబ్బండ వర్గాలను మోసం చేస్తుందని మున్సిపల్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్రనేత కడవేర్గు రాజనర్సు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాల వే సి నివాళ్లు అర్పించారు.. ఈకార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.